బహుజనుల భూ సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓకు వినతి

విశాలాంధ్ర-కావలి : కావలిలో బహు జనుల భూ సమస్యలు, అగ్రవర్గాల ఆక్రమణలపై అఖిల భారత బహు జనుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మనవల ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు దావులూరి శ్యాంసన్‌లు కావలి ఆర్డీఓ వంశీ కృష్ణకి వినతిపత్రం సమర్పించారు. బహుజనుల భూములను దౌర్జన్యంగా కబ్జా చేసుకుంటున్న అగ్ర వర్గాలపై కేసులు నమోదు చేసి తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు. బపజనులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య లను ఆర్డీఓకు వివరించారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 31, మే -2025 4 పేజీలు

విఆర్సిని అత్యుత్తమ విద్యాలయంగా తీర్చిదిద్దుతాం : మంత్రి నారాయణ

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:దేశంలోని అత్యుత్తమ విద్యా ప్రమాణాలు గల పాఠశాలగా వి ఆర్ సిని తయారు చేస్తున్నామని, ఇది నిరుపేద బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే సరస్వతీ విద్యాలయంగా మారనుందని రాష్ట్ర పుర పాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శుక్రవారం వీఆర్సీ పాఠశాల ఆధునీకరణ పనులను ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్, మున్సి పల్ కమిషనర్ నందన్‌తో కలిసి మంత్రి నారాయణ పరిశీ లించారు. భవిష్యత్ తరాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని సంకల్పంతో రూ.15 కోట్ల వ్యయంతో సిద్ధమౌతున్న సరస్వతీ నిలయాన్ని మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడ రాజీ లేకుండా పనులు చేస్తున్న ఎన్సీసీ కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్లే గ్రౌండ్ లో ఏర్పాటు చేసేస్పోర్ట్స్ కోర్ట్ డిజైన్ ను పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విఆర్సీకి పూర్వ వైభవం తెస్తానని ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. విద్యా మంత్రి లోకేష్ వి ఆర్ సి పాఠశాలకు అనుమతులు మంజూరు చేశారని చెప్పారు.నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా స్కూల్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఏడాదికి వెయ్యి మంది చొప్పున ఐదేళ్లలో ఐదువేల మంది పేదపిల్లలకి అడ్మిషన్ కల్పిస్తామని తెలిపారు. నెల్లూరు నగర నడిబొడ్డులో ఉన్న విఆర్సీలో చదివిన చాలా మంది ఉన్నతస్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ఎందరో ప్రజాసేవకులను ఈ కళాశాల సమాజానికి అందించిందన్నారు.2014లో తానుతన సిబ్బందితో కలిసి 300 మందికి ఐఐటీ కోచింగ్ ఇక్కడే ఇప్పిం చాననిగుర్తు చేసుకున్నారు. అయితే అలాంటి వీఆర్‌సి స్కూల్‌ను అవగాహనారాహిత్యంతో గత ప్రభుత్వం మూసేసిందని విచారం వ్యక్తంచేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా సుపరిపాలన వైపు ముందుకు దూసు కెళ్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 20 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించాలని యువనేత లోకేష్ సంకల్పించారని తెలిపారు. ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని మంత్రి పిలుపునిచ్చారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ఎంఎస్ఎంఈగా మార్చి25 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని వెల్లడించారు. అదేవిధంగా వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభానికి మంత్రి లోకేష్అనుమతి ఇచ్చారని తెలియజేశారు. భారతదేశంలోనే నంబర్ వన్ స్కూల్‌గా తీర్చి దిద్దబోతు న్నామని మంత్రి

2

యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి : ఇన్చార్జి కలెక్టర్ కే కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు, కాంపిటీషన్లు, ట్రైనింగ్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లోసమీక్ష చేశారు.ఉద్యోగులువారి కుటుంబ సభ్యులు తమ పొరుగు వారితో యోగా పట్ల అవగాహన, ఆసక్తి కల్పించి ఔత్సాహితులను రిజిస్టర్ అయ్యే విధంగా చూడా లన్నారు. క్యూఆర్ కోడ్, గ్రామ వార్డు సచివాలయ యాప్ ద్వారా రిజిస్టర్ కావాలన్నారు. ఎక్కువ మంది రిజిస్టర్ అయ్యే విధంగా జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సుమారు 10 లక్షల మందిని రిజిస్టర్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఇప్పటివరకు 4.5 లక్షల మంది నమోదయ్యారని మిగిలిన వారిని కూడా నమోదయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.31వ తేదీ పెన్షన్ పంపిణీ సమయంలో వారి కుటుంబ సభ్యుల్లో ఔత్సాహికులను రిజిస్టర్ చేయించాలన్నారు. 10 నుండి 18 సంవత్సరాల లోపు19- 35 సంవత్సరాల మధ్య, 35 సంవత్సరాల పైబడిన వారికి యోగ పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు స్థాయిలో పోటీలు ముగింపు దశకు వచ్చాయని, మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7 వరకు జిల్లా స్థాయిలో 9 నుండి 14 వరకు పోటీలు నిర్వహించాలన్నారు. విజేతలను నిర్ణయించి డేటా ఎంట్రీ చేయాలన్నారు. జూన్ 6వ తేదీన నెల్లూరు లో జిల్లా స్థాయి యోగా కార్యక్రమం రెసిడెన్షియల్ అసోసియేషన్ థీమ్ తో జరుగుతుందని దానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.జిల్లా మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు గ్రామ వార్డు స్థాయిలో ట్రైనీలను మ్యాపింగ్ చేయాలన్నారు. డి ఎస్ డి ఓ, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు యోగా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ, పారిశుధ్యం, పౌర సరఫరాలు పీపుల్స్ పర్సెప్షన్ పై సమీక్ష చేశారు.

మహానాడులో మలిశెట్టి మార్క్..అభినందించిన చంద్రబాబు, లోకేష్

విశాలాంధ్ర-కావలి: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడులో డెకరేషన్ కమిటీ లో కీలక పాత్ర పోషించి సభ కార్యాక్రమాలకు వన్య తెచ్చి తన మార్క్ ను మరోసారి చూపించి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు తెచ్చుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ ఏయంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువగళం రథసారధి, రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గతంలో వైసీపీ చేసే అరాచకాలను ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకై ముందుకు వచ్చి యువగళం పాదయాత్ర చేపట్టి రాష్ట్ర రాజకీయాల్లో నారా లోకేష్ పెను తుఫాను సృష్టించిన విషయం తెలిసిందే. అయితే యువగళం పాదయాత్రలో నారా లోకేష్ టీం లో ప్రధాన భూమిక పోషించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అనుచరుడుగా మలిశెట్టి సైతం క్రియాశీలక పాత్ర పోషించారు. లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో డెకరేషన్ కమిటీ లో క్రియాశీలంకంగా వ్యవహరించి ఆయన నిర్వహించిన సభల వద్ద తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉత్తేజ పడేలా ,ప్రజలను ఆకర్షించేలా ఆ నాడు చేసిన డేకరేషన్, ఫ్లెక్సీలు ఎందరినో ఆకర్షించి పార్టీలో ముఖ్య నేతలచే మన్ననలు పొందారు. అనంతరం యువగళం ముగింపు సభలో కూడా తన ప్రతిభతో రాష్ట్ర ప్రజలను ఆకర్షించేలా సభా వేదిక ఏర్పాటు, డెకరేషన్ లో పలువురుని ఆకర్షించేలా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబు, యువరత్న నందమూరి బాలకృష్ణ పెద్ద ,పెద్ద కటౌట్లు కూడా ఏర్పాటు

2

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి.. బయ్యర్ల మీటింగ్‌లో ఎమ్మెల్యే ఇంటూరి ఆదేశం

విశాలాంధ్ర-కందుకూరు : సోమవారం ఉదయం పామూరు రోడ్ లోని 27 వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ. గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి 300 వరకు ఉండేదని ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు గత ఏడాది ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం లోగ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు..రైతులు సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలు దారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు... లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులలో ఉన్నదని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే రైతులు, బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలకు కృషి చేయాలని కోరారు... రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరికి ఒకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలు రైతులను నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులను గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు వలేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు బోర్డు అధికారులు రైతులు పాల్గొన్నారు.

విద్యాలయంగా తీర్చిదిద్దుతాం : మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

నారాయణ ఘంటాపధంగా చెప్పారు. విఆర్సీలో చదివే విద్యార్థుల్లో కొన్ని కుటుంబాలను నా కుమార్తెలు, అల్లుళ్ళు దత్తత తీసుకొంటున్నారని వెల్లడించారు. పి 4 కింద మరికొందరిని దత్తతకు ఆహ్వానిస్తామన్నారు. వి ఆర్ సి తరహాలోని సంతపేటలోని ఆదర్శ పాఠశాలను కూడా డిఎస్ఆర్ కంపెనీ అధినేత సుధాకర్ రెడ్డి దత్తతతీసుకోవడం సంతోషదాయకమన్నారు.వీఆర్సీ కి ధీటుగా గుంటబడిని తయారు చేస్తామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు సిటీ లో ఉన్న 54 ప్రభుత్వ పాఠశాలలను కూడా మోడల్ స్కూల్స్ గా తయారు చేస్తామని తెలియజేశారు. తద్వారారానున్న కాలంలో విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరుస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. పేదకుటుంబాలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ బిడ్డలకు బంగారు భవిష్యత్తు అందించాలని ఈ సందర్భంగా నారాయణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఇఓ బాలాజీ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మలిశెట్టి మార్క్..అభినందించిన చంద్రబాబు, లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

చేసి అందరి చూపులు వాటిని ఆకర్షించేలా చేసి అందరి మన్ననలు పొందిని విషయం తెలిసిందే. అయితే తాజాగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప లో నిర్వహించిన మహానాడులో డెకరేషన్ కమిటీ లో కూడా కీలక పాత్ర పోషించి తన ప్రతిభను నాయకులు, రాష్ట్ర ప్రజలను మరోసారి ఆకర్షించి మలిశెట్టి వెంకటేశ్వర్లు తన మార్క్ ను రిపీట్ చేయటంతో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు,పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మలిశెట్టికి ప్రత్యేక అభినందనలు తెలిపి బుజం తట్టారు. గతంలో యువగళం పాదయాత్ర కావలికి చేరుకున్న సమయంలో కూడా రాష్ట్రంలో ఎక్కడా చేయని రీతిలో 80 అడుగుల ఎత్తులో నారా లోకేష్ బాబు కటౌటును ఏర్పాటు చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజల చూపును కావలి వైపు చూసేలా చేసి చంచలనం సృష్టించారు.దీంతో తెలుగుదేశం పార్టీలో మలిశెట్టి సేవలును సీనియర్ నాయకులు సైతం అభినందనలు తెలిపటంతో కావలిలో ఆయన అనుచరులు కేరింతలతో ఆయనను ఆలింగనం చేసుకుని బాణసంచా కాల్చి అభినందనలతో ముంచెత్తారు.

పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతబ్ది ఉత్సవం

విశాలాంధ్ర-కందుకూరు: పుణ్య శ్లోక అహల్య భాయ్ త్రి శతాబ్ది ఉత్సవాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన కావలి పట్టణ భాజపా పూర్వ అధ్యక్షులు శ్రీ కుట్టు బోయిన బ్రహ్మానందం యాదవ్ గారు హాజరై అహల్యాబాయి జీవిత విశేషాలను జాతి పునర్నిర్మాణం కోసం ఆమె చేసిన త్యాగాలను వివరించారు. మరుగునపడిన మహనీయుల చరిత్రను వెలుగులోకి తీసుకొని వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు గుడ్లూరు , కందుకూరు రూరల్ వివి పాలెం మండల అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్ చల్ల వెంకటరాజా కూచిపూడి డేవిడ్ కరుణ సీనియర్ నాయకులు ఉన్నం భాస్కరరావు ఏ మాల్యాద్రి నాయుడు బొర్రా కోటేశ్వరరావు నవ్వులూరి రాజేష్ కవర్తపు మల్లికార్జునరావు ఆర్ఎస్ఎస్ కండ సంఘ చాలక్ తన్నీరు మల్లికార్జునరావు మరియు ఆకురాతి బలరామ కృష్ణమూర్తి కవర్తపు మల్లికార్జునరావు మహిళా నాయకురాలు కే సాధన సీనియర్ నాయకులు ఆడారి ఎలమందయ్యా తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1న ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గం మహాసభ

విశాలాంధ్ర -కందుకూరు : స్థానిక సిపిఐ కార్యాలయంలో జూన్ 1 ఆదివారం ఏఐటీయూసీ కందుకూరు నియోజకవర్గం మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు కార్మికులు ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కె.మురళి, యర్రంశెట్టి ఆనందమోహన్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే కార్మికుల కష్టాల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆర్భవించిందని అన్నారు, ఏఐటీయూసీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన ఆనాటి ఈనాటికి, భవిష్యత్తులో సైతం కార్మిక పక్షాన అలుపెరగని పోరాటాల చేస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మికులునెత్తురు చిందించి సాధించుకున్న చట్టాలను కాలరాసే ప్రయత్నాలు చేస్తుందని వాటిని అడ్డుకోవాల్సిన అవసరం కార్మికులకు ఉందని ఆ దిశగా ఏఐటియుసి నియోజకవర్గ మహాసభలు నిర్వహించటం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు కార్మికుల చట్టాల గురించి వివరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని వారు కోరారు.

జూన్ 4న వెన్నుపోటు దినంగా వైఎస్ఆర్ సిపి నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాపూరు: జూన్ 4వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాపూరు మండల కేంద్రంలో వెన్నుపోటు దినంగా నిర్వ హించె శాంతియుత ర్యాలీని జయ ప్రదం చెయాలని వైసిపి మండల కన్వీనర్ బొద్దు. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాపూరులోని పిచ్చి రెడ్డి కళ్యాణమండపంలో నిర్వహిం చిన విలేకరుల సమావేశం వైసిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవ త్సరం పూర్తి అయిన ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవే ర్చటంలో విఫలమైనందున వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటు దినంగా ర్యాలీని నిర్వ హించడం జరుగు తుందన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుత ర్యాలీని జయప్రదం చెయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ బత్తిన. పట్టాభిరామిరెడ్డి, దందోలు. లక్ష్మీనారాయణ రెడ్డి, వంకివోలు కోటేశ్వర్ రెడ్డి, గ్రామీణ వైద్యులు డాక్టర్ ఖాదర్ భాష, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27 మంది బాధితులకు 24.56 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేసిన- ఎమ్మెల్యేఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 27 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 24.56 లక్షల రూపాయల చెక్కులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బాధితులకు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పేర్కొన్నారు.పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది వరం లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల వైద్య విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాకుండా ఉండేటటువంటి జబ్బులకు వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తున్నారని, ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నందుకు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియజేశారు..సీఎం సహాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు శాసనసభ్యులఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదేళ్ల వెంకట సుబ్బారావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

అందరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి :ఎంపీడీవో శ్రీదేవి పిలుపు

విశాలాంధ్ర-కావలి: కావలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సచివాలయ సిబ్బందికి ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.నెల్లూరులో శిక్షణ పొందిన యోగా మాస్టర్ ట్రైనర్లు ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ శిక్షణలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర సచివాలయ సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు.యోగా మాస్టర్ ట్రైనర్లు చంద్రిక, రేణుక, విజయభారతి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో చేవూరు శ్రీదేవి ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది, తమ పరిధిలోని గ్రామాలలో నమోదైన వారికి యోగాలో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ నెల 17వ తేదీన మండల స్థాయిలో జరుగనున్న యోగా దినోత్సవ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
SHARAT INDUSTRIES
(CIN: L05005AP1990PLC011276)
రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి.గూడూరు మండలం,నెల్లూరు జిల్లా, ఏపి-524002,
ఇ-మెయిల్ ఐడి:cs@sharatindustries.com, వెబ్‌సైట్ :www.sharatindustries.com, మొబైల్‌నం: 88976 28787

31 మార్చి, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన

29 మే, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డు 31 మార్చి 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి కంపెనీ యొక్క ఆడిట్ చేయబడిన స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ఆమోదించింది.
ఇన్వెస్టర్లు దిగువన ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా మా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా చట్టబద్ధమైన ఆడిటర్ జారీ చేసిన ఆడిట్ చేయబడిన నివేదికతో పాటు వివరణాత్మక ఆర్థిక ఫలితాలను పొందవచ్చని తెలియజేయడమైనది.
వెబ్‌పేజీ లింక్: https://ww.sharatindustries.com/uploads/3/9/8/5/39859679/04fea66e-b310-46d0-b9be-78946c2cfc0a.pdf

ప్రదేశం : నెల్లూరు
తేదీ : 29 మే, 2025

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/-
ఎస్.ప్రసాద్‌రెడ్డి సత్మెళ్ల,
మేనేజింగ్ డైరెక్టర్

ఈ ప్రకటన సవరించబడిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్ నిబంధన 2015 లోని నిబంధన 33 & 47 (1) కు అనుగుణంగా ఉంది.

నేడు నూర్ భాషా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు టౌన్ హాల్లో నూర్ భాష (దూదేకుల) విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు, బీద మస్తాన్ రావు సహాయ సహకారాలతో విద్యార్థులకు శనివారం ప్రోత్సాహక బహుమతులుఅందజేస్తున్నట్లు నూరు భాష జిల్లా అధ్యక్షులు షేక్ సలీం తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలోతెలిపారు. 10వ తరగతి లో 500 మార్కులు, ఇంటర్మీడియట్ లో 900 మార్కులు సాధించిన విద్యార్థులు ఈ పురస్కారాలకు అర్హులన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావుతో పాటు ఎమ్మెల్సీ బీదా రవిచంద్రలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, ఎంప్లాయ్ అధ్యక్షులు షేక్ ఖాజావలి, నూరుభాషా నాయకులు షేక్ మస్తాన్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక మండలం లోని రైతు సేవా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ శుక్రవారం తెలిపారు. 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు కోసం ఆయా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించిన రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. కావున రైతులు విత్తనాలు తీసుకొని వెళ్లాలని ఆయన కోరారు. ఒక కేజీ జీలుగా విత్తనాల పూర్తి ధర రూ. 123, కేజీ జనము విత్తనాలు రూ. 109, కేజీ పిల్లి పెసర విత్తనాలు రూ.180, కాగా 50 శాతం సబ్సిడీ పోను 10 కేజీల జీలుగల సంచి రూ.615, 10 కేజీల జనుముల సంచి రూ.545, 8 కేజీల పిల్లి పెసర విత్తనాలు రూ.720, రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులు పొందాలన్నారు.

కిశోర బాలికలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మనుబోలు: మను బోలు మండలంలోని వెంకన్న పాలెం గ్రామ అంగన్వాడి కేంద్రం లో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు మనుబోలు సెక్టార్ సూప ర్వైజర్ సిహెచ్ రమణమ్మ ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజ యలక్ష్మి ఆదేశాల మేరకు కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడ మైనది. ఐరన్ విటమిన్ సి సమృద్ధిగా లభించే ఆహారం తీసుకోవాలని అన్నారు. రక్తహీనత వ్యక్తిగత శుభ్రత బాల్య వివాహాలు చేయడం వలన వచ్చే సమస్యలు వాటిపై అవగాహన కల్పించారు. అదే విధంగా చిన్న వయసులో పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పుట్టిన బిడ్డకు ఏ సమయంలో ఏ వ్యాక్సిన్ ఇవ్వాలని అవగాహన కల్పించామన్నారు. మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు: ముత్యాలమ్మ, రమణమ్మ, ఆయా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర ట్రైనింగ్ ప్రారంభం : ఎంపీడీఓ భవాని

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో భవాని ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ కార్యక్రమం మే 21 నుండి జూన్ 21 వరకు జరుగుతుందని ఎంఓటీల ద్వారా టిఓటిల ద్వారా శిక్షణ ఇస్తారని ఆమె తెలిపారు.అదేవిధంగా యోగ చేయడంవలన ప్రశాంతంగా ఉంటుందని,ఆరోగ్యం బాగుంటుందని ప్రతిఒక్కరు యోగాంధ్ర లో పాల్గొనాలని తెలిపారు,జూన్ 16న పెంచలకోన దేవస్థానం నందు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రక్క మండలాల వారు కూడా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జీవీ రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ మలిశెట్టి రమేష్ బాబు, సిడిపిఓసునంద, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

కొలతలు ప్రకారమే వేతనాలు : ఏపీఓ దయాసాగర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో కొలతలు ప్రకారమే వేతనాలు ఉంటాయని ఏపీఓ దయా సాగర్ అన్నారు.శుక్రవారం మండలంలోని అమ్మపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఏపీఓ దయాసాగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పనిప్రదేశంలో పని చేస్తున్న కూళీల హాజరు పట్టికను పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును గురించి కూళీలను అడిగి తెలుసుకొని కూలీలకు తగు చూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ఉదయం 6 గంటలకు పనికి వచ్చి 10 గంటలకు పని ముగించుకొని పోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేచించిన కొలతలు ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్ణహించిన కూలీ పొందాలని అన్నారు. ఉపాధిహామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. పనుల విషయంలో రాజీ పడవద్దని చూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని,పనికి ఒకరి బదులు ఒకరు రాకూడదని అన్నారు. 18సంవత్సరాలనుండి 70సంవత్సరంలు నిండిన ప్రతి ఒక్కరూ పీఎంఎస్ బీప్రీమియం 20రూపాయలు చెల్లించినట్లయితే ప్రమాదం శాత్తు మరణించిన వారికి 2లక్షలు వరకు ప్రమాద బీమా వస్తుందని తెలిపారు. అందువలన ప్రతి ఒక్క ఉపాధిహామీ కూలి ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతి కల్పించాలని పీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రోటరీ స్వర్గధామంలో దహనశాలల శంకుస్థాపన

ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని ఆహ్వానించిన రోటరీ క్లబ్ ప్రతినిధులు

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని ఉత్తర శివార్ల లో గల రోటరీ స్వర్గధామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నాలుగు దహన శాలల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని రోటరీ క్లబ్ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. రోటరీ స్వర్గధామం లో అంకినపల్లి రమేష్ రెడ్డి సహకారంతో సుమారు రూ.40 లక్షలతో ఈ దహన శాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేకి రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మే 31వ తేదీ ఉదయం 7.30 గంటలకు జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి తప్పక విచ్చేయవలసినదిగా వారు ఎమ్మెల్యేను కోరారు.

ఆర్థిక అంశాల నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక పట్టణంలోని సినిమా హాల్ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపుపై సిడిపిఓ యన్. సునీత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు అవసరాలను బట్టి డబ్బులు ఆదా చేయడం ఖర్చు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆర్థిక ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తేజస్విని, కార్యకర్త సుజాత, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి సోమిరెడ్డి రాక

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈనెల 1వ తేదీన ఆదివారం కావడంతో పింఛన్దారులకు ఒకరోజు ముందుగానే అనగా ఈనెల 31వ తేదీన శనివారం రోజునే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో నాగమణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ పింఛన్ ను ఒకటో తేదీని తీసుకోవాలని ఆమె కోరారు. అందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆమె తెలిపారు. అలాగే శనివారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉదయం 8:30 గంటలకు మండలంలోని పెడతా పోలూరులో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిచ్చర్ల పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. అనంతరం ముసునూరు వారి పాలెం పంచాయితీలో కూడా తదుపరి పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కూడా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొంటారని ఆమె తెలిపారు.

పొలాల్లో మద్యం ఖాళీ సీసాలు ప్లాస్టిక్ కవర్లు వేయకండి : ఏఎంసి డైరెక్టర్ బోలా శీను

విశాలాంధ్ర-మనుబోలు: పొలాల్లో మద్యం ఖాళీ సీసాలు ప్లాస్టిక్ కవర్లు వేయకుండా అన్నదాతలకు అండగా నిలుద్దామని బిజెపి నేత ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రైతులు మనకు కడుపు నింపే అన్నదాతలు పొలంలో చెప్పులతో బూట్లతో దుఃఖిదున్నుతున్నారు.వారు తమ పొలంలో దిగాలంటే సదరు భూమిని దేవుడిగా భావించి ఉత్త కాళ్లతో దిగి సాగు చేస్తారు. వారు సాగు చేస్తేనే, మనకు మన కుటుంబానికి 3 మూడు పూటలా కడుపు నిండేది. దయచేసి పంట పొలాలలో మద్యం తాగేవారు సదరు సీసాలను తాగిన తర్వాత ఒక సంచిలో ఉంచి పక్కన పెట్టండి. దయచేసి పగలగొట్టి సదరు గాజు పెంకులు రైతన్నకు గాయాలు పాలు చేయకుండా, కడుపు నింపే రైతు,ఆసుపత్రి పాలు చేయకుండా, వారి కుటుంబాన్ని అనాధ చేయకుండా ఈరోజు నుంచి సోదరులందరూ నడుం బిగించి మంచి పనికి శ్రీకారం చుడదామన్నారు.

నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానం పథకానికి కడప జిల్లా, బద్వేల్ వాసులు గాజులపల్లి శంకరరావు ధర్మపత్ని శ్రీదేవిర్లు రూ.1,00,000 నగదు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అందజేశారు.

ఎస్సీ ఎస్టీ కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-కావలి : సామాజికవేస్తా మాలకొండ రెడ్డి సమాజంలో నిరుపేదలైన షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు నివసిస్తున్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించి ముఖ్యంగా ప్రతి కాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించి వారిలో చైతన్యాన్ని పెంపొందించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు పై అధికారులు ఈ కాలనీలను సందర్శించి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి వారిని అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ఐటీడీఏ అధికారులు గిరిజన కాలనీలను సందర్శించి గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మరీ ముఖ్యంగా బడి బయటతిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలు జరిపించి వారికి విద్యాబుద్ధులు అందించాల్సిన అవసరం సమాజంపై ఉందని తెలిపారు ప్రజాప్రతినిధులు అధికారులు నిరంతరం నిరుపేదలైన ఎస్సీఎస్టీ కాలనీల ప్రజలను చైతన్యపరిచి రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్నా నవ సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

బోగోలులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో శుక్రవారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో" ప్రత్యేక ప్రజాసమస్యల పరిష్కారవేదిక" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలుపంచాయతీల నుండి అర్జీదారులు ఆయనకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికతాసిల్దార్ సురేష్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముమ్మర పర్యటన

విశాలాంధ్ర-కావలి : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముసునూరుకు చెందిన మర్లపాటి శ్రీను - రాజేశ్వరి దంపతుల కుమారుడు సాయి వివాహం ముసునూరులోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం 32వ వార్డుకు చెందిన పల్లపు ప్రసాద్ కుమార్తె వీర రాఘవి ఓణిల మహోత్సవ కార్యక్రమం కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కావలి పట్టణం కచ్చేరిమిట్టకు చెందిన ఆకుల సువార్తమ్మ ప్రథమ జ్ఞాపకార్ధ స్తుతి కూడిక వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రూరల్ మండల నేతలు నాయుడు రాంప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్‌పై అవగాహన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో బొంతవారిపాలెం గ్రామంలో కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం 9వ సెషన్‌లో భాగంగా 11నుండి 18సంవత్సరంల బాలబాలికలకు ఆర్ధిక నిర్వహణగురించి డబ్బు అనేది ఒక సాధనం లక్ష్యంకాదని దానిని తెలివిగా ఉపయోగించాలని,నేడు కొంచెం ఆదా చేయడం వల్ల రేపు చాలా సహాయ పడుతుందని దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తగా వుంటే మంచిదన్నారు. ఖర్చు చేసే ముందు ఆలోచించడం మంచిదని ఒక చిన్న ప్రణాళిక పెద్ద తేడానుకలిగిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పిగ్గీ బ్యాంక్ లేదా పొదుపు కూజా ను ప్రారంభించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ కె సుమలత, ఆయా వెంకటేశ్వరమ్మ, ఆచా కార్యకర్త శ్రావణి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రెండు సమస్యలను పరిష్కరించండి జనసేన నాయకులు

విశాలాంధ్ర-కలువాయి : శుక్రవారం స్పెషల్ గ్రీవెన్స్ డే సందర్భంగా కలువాయి మండలంలో కుల్లూరు పంచాయతీ రాజుపాలెంలోని మాతమ్మ గుడి పొలం ఆక్రమణ గురవుతున్నట్టు, ఎస్ టి కాలనీ దారి సమస్యలను ప్రధాన సమస్యలు గ ఉన్నాయని జనసేన నాయకులు ఆర్డీవో పావనికి విన్నవించారు. ఆ వెంటనే సంబంధిత విఆర్ఓకి సర్వర్ కి తెలియపరచడంతో అక్కడున్న సమస్యని రిపోర్ట్ రాసి పంపించమని చెప్పడం జరిగింది అలాగే కలువాయి మండలంలో జరుగుతున్న రెవెన్యూ సమస్యలను ఏవి కూడా ఎమ్మార్వో చేయట్లేదని సంబంధిత ఆర్డిఓ తెలియపరచడం జరిగినట్లు జనసేన మండల అధ్యక్షుడు మనోహర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జనసైనికులు సుసర్ల హరి ,శివ, పిచ్చయ్య మరియు,రాజుపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్‌లో నేటి నుండి నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం నోటి క్యాన్సర్ బారిన పడే దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉండటం ఆందోళన కలిగిస్తుందని, ఏడాదికి 52వేల మంది భారత్ లో నోటి క్యాన్సర్ మూలంగా మరణిస్తున్నారని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ వెల్లడించారు. దేశంలో క్యాన్సర్ నిర్మూలనకు అపోలో సంస్థ తన వంతు సామాజిక సేవగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీనా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ శ్రీరామ్ సతీష్ నెల్లూరు అపోలో హాస్పిటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ సతీష్, డాక్టర్ నాగేంద్ర, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్, సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ హరితతో కలిసి మీడియాతో మాట్లాడారు.క్యాన్సర్ నిర్మూలనలో భాగంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 31వ తేదీ నుండి దేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్స్,అపోలో క్యాన్సర్ సెంటర్లలో నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో కూడా స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ముందుగానే గుర్తిస్తే నోటి క్యాన్సర్ ను పూర్తిగా నిర్మూలించవచ్చునని, 30 ఏళ్ల పైబడి, పొగాకు అలవాటు ఉన్న వారు ఖచ్చితంగా నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. తరచూ నాలుక, నోటిలో పుండ్లు, ఎరుపు లేదా తెలుపు మచ్చలు రావడం నోటి క్యాన్సర్ లక్షణాలుగా గుర్తించాలన్నారు. పొగాకు వ్యసనానికి బానిసలుగా మారిన వ్యక్తులను గుర్తించి వారిని ఆ అలవాటుకు దూరంగా మార్చేందుకు అపోలో సంస్థ,ఈషా ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తుందని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ సతీష్, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ జి.వి.వి. ప్రసాద్, డాక్టర్ హరిత వెల్లడించారు.ఈ సమావేశంలో అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రీవెన్స్ డే ఆర్డీవో పావని

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి తాహసిల్దారు కార్యాలయం ప్రాంగణంలో ఆత్మకూరు ఆర్డీవో పావని ఆధ్వర్యంలో స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించారు,ఈ గ్రీవెన్స్ కి మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు తమకు ఉన్నటువంటి భూ సమస్యల పరిష్కారానికై ఆర్డీవోకి వినతులను సమర్పించారు.అర్జీదారులు ఇచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరలో పరిస్కారిస్తామని ఆమె తెలిపారు..ఈ సందర్బంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి రీ సర్వేను ఆర్డిఓ పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్యామసుందర్ రాజా, డిటి వెంకటేశ్వర్లు, రి సర్వే డి టి మంజుల, ఎంపీడీవో భవాని, విద్యుత్ శాఖ ఏఈ, అటవీశాఖ, శిశు సంక్షేమ శాఖ, హౌసింగ్ డిపార్ట్మెంట్ వివిధ శాఖలకు సంబందించిన మండల స్థాయిలో అధికారులు, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు. గ్రీవెన్స్ అనంతరం కలువాయి గ్రామానికి చెందిన కోడికూతల నాగమణి ఇంటి సమస్యపై పిర్యాదు మేరకు ఆర్డిఓ క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు.

పచ్చిరొట్ట విత్తనాల కోసం ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోండి

విశాలాంధ్ర-జలదంకి : మండలంలోని రైతాంగం ప్రభుత్వం సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాల కోసం ఆన్లైన్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జలదంకి మండల వ్యవసాయ అధికారిని శైలజ విజ్ఞప్తి చేశారు. పిల్లి పెసర, జీలుగ, జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం రైతులకు అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కాకాని అరెస్టు దారుణం: సర్పంచ్ బందెల

విశాలాంధ్ర-మనుబోలు: నెల్లూరు వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టు దారుణమని మనుబోలు మండలం కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నించిన గొంతు ఎత్తి మాట్లాడిన అక్రమ కేసులు పెట్టి వైసిపి నాయకులను జైలు పాలు చేస్తున్నారన్నారు. అబద్ధపు అట్రాసిటీ కేసు నమోదు చేసి మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కేసులకు భయపడేది లేదని,సర్వేపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసికట్టుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కి అండగా ఉంటామన్నారు.దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎప్పుడో చూడని విధంగా కూటమి ప్రభుత్వ హయాంలో అరెస్టులు జరుగుతున్నాయన్నారు. మా నాయకుడు కడిగిన ఆణిముత్యం లాగా వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు మొత్తం గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి పొరపాటు తప్పదన్నారు. వైకాపా నాయకుడు కార్యకర్తలు అభిమానులు కాకాని కుటుంబానికి అండగా ఉంటారని భరోసా వ్యక్తం చేశారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-జలదంకి : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 27 నుంచి 29 వరకు కడప గడపలో లక్షలాదిమంది పసుపుదళం హాజరు కాగా మహానాడు కార్యక్రమం విజయవంతమైంది. వరుణ దేవుడు సూర్య భగవానుల ఆశీస్సులతో ఆహ్లాదకరమైన వాతావరణం లో మహానాడు విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యేలు తిరుమల శ్రీవారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ బాబుల ప్రసంగం అధ్యంతం పార్టీ నాయకులలో కార్యకర్తలలో ఉత్తేజాన్ని నింపిందన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

చలివేంద్రంలో కొత్త కుండల ఏర్పాటు

విశాలాంధ్ర-ముత్తుకూరు:ముత్తుకూరు మండల కేంద్రంలో సుమారు నెల రోజుల కిందట జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి అక్కడ ఉన్న కుండలను తీసుకెళ్లారని, ప్రజలకు ఇబ్బంది లేకుండా నూతన కుండలను ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గత నేల కిందట జనసేన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ చలివేంద్రంలో ఉండాలని ఏర్పాటుచేసి మంచినీటి చలివేంద్రం ప్రజల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రంలో ఉన్నటువంటి మంచినీటి ఉండలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే మా సొంత నిధులతో ఈ వేసవిలో ప్రజలుదాహానికి అల్లాడిపోయే కార్మికులకి, శ్రామికులకి , గుక్కెడు చల్లటి నీళ్లు ఇచ్చి దాహార్తిని తీర్చాలనే ఆలోచనతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. చివరికి చలివేంద్రంలో ఉండే కుండలను కూడా అవహరించారంటే బాధాకరంగా ఉందన్నారు. అంటే నిజంగా ఇది మంచి పని మంచి పద్ధతి కాదనివీలైతే సహాయం చేయండి మీ చేతకాకపోతే ఎవరైనా చేస్తుంటే దానిని భంగపరిచే పని చేయకండి.మీ పాదాలకు మొక్కుతాం నేడు మళ్లీ యధావిధిగా మంచినీటి చలివేంద్రాన్ని కొనసాగించే విధంగా కొత్త కుండలను తీసుకువచ్చి మంచినీళ్లతో నింపి పెట్టడం జరిగిందన్నారు. దయచేసి మళ్లీ కుండలు ఎత్తుకుపోయే దానికి ప్రయత్నం చేయవద్దని,ఇది మా కష్టార్జితంతో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమం కొన్ని వందల మందికి సామాన్యులకి దాహార్తిని తీర్చే చలివేంద్రం ఈ విషయం ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండలం నాయకులు పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి ,ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, చిన్న, గిరీష్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.